1. Student Branch Name : CSI-LBRCE STUDENT BRANCH, **(LAKI REDDY BALI REDY COLLEGE OF ENGINEERING)**
2. Region – V
3. Event Date : 30th & 31st October 2015,
4. Event Title : **"ETHICAL HACKING & CYBER SECURITY",**
5. Speaker at the Event : D.Sai Satish, CEO, Indian Servers,
6. **Gist of the Event (Few sentences regarding technical contents of the event)**

Ethical Hacking & Cyber Security Workshop Organized by CSI Student branch of LBRCE gave a great exposure to students about latest vulnerabilities. In this workshop students learned how to hack into Smart phones like android, phone etc and learned many topics like removing viruses without using antivirus, breaking any character passwords in seconds, zero day exploits, website hacking and security and much more. Trainer Mr D.Sai Satish, CEO of Indian Servers, Who is having vast knowledge and experience in security domain is the resource person for this event. Student Branch Counsellor Dr.S.Naganjaneyulu said Indian Government is focusing on Digital India. So There will be huge opportunities in Cyber security field, Students can choose their careers as penetration testers. IT HOD, CSE HOD, Director of LBRCE also addressed students.



**Lighting lamp by Dr.E.V.Prasad, Director LBRCE**




**Addressing by D.Sai Satish, CEO, Indian Servers,**




**Certificate Distribution to participants by Dr.E.V.Prasad, Director LBRCE**

సాక్షి 31/10/15

## పరిశోధనల్లో ఏబికల్ హ్యాకింగ్‌కు ప్రాధాన్యం



మైలవరం : ప్రస్తుత పరిశోధన రంగంలో ఏబీకల్ హ్యాకింగ్ ప్రథమస్థానంలో ఉందని ఇండియన్ సర్వర్స్ సీఈవో సాయి సతీష్ పేర్కొన్నారు. స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో సీఎఫ్ఐ స్టూడెంట్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఐటీ, సీఎఫ్ఈ, ఎంసీఏ విద్యార్థులకు ఏబీకల్ హ్యాకింగ్ సైబర్ సెక్యూరిటీ అనే అంశంపై రెండు రోజుల వర్క్‌షాపు శుక్రవారం ప్రారంభమైంది. సతీష్ మాట్లాడుతూ ఇంటర్నెట్ భద్రతకోసం అనేక సంస్థలు ఏబీకల్ హ్యాకింగ్‌ను వినియోగిస్తున్నాయన్నారు. కళాశాల డైరెక్టర్ ఈవీ ప్రసాద్ మాట్లాడుతూ ఈమెయిల్, బ్యాంక్ అకౌంట్ హ్యాకింగ్ బారిన పడకుండా సెక్యూరిటీ ప్రొవైడ్ చేసే టెక్నాలజీని నేర్చుకోవాలని సూచించారు. ఇలాంటి వర్క్‌షాపులు నిర్వహించడం వలన విద్యార్థులకు ఉద్యోగావకాశాలు ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో పీఎఫ్ఈ డీన్ ఆర్.చంద్రశేఖర్, సీఎస్ఈ విభాగాధిపతి రవిశంకర్, ఐటీ విభాగాధిపతి డి.నాగరాజు పాల్గొన్నారు.

ఈనాడు 31/10/15

## పరిశోధనా రంగంలో ఎథికల్‌హ్యాకింగ్ ఉపయోగం

**మైలవరం, న్యూస్‌టుడే:** ప్రస్తుత పరిశోధనా రంగంలో ఎథికల్ హ్యాకింగ్ అనేది ప్రథమస్థానంలో ఉందని, దానిపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఇండియన్ సర్వీసెస్ సీఈవో సాయి సతీష్ పేర్కొన్నారు. స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్ఐ స్టూడెంట్ బ్రాంచి ఆధ్వర్యంలో ఐటి, సీఎస్ఈ, ఎంసీఏ విద్యార్థులకు ఎథికల్ హ్యాకింగ్, సైబర్ సెక్యూరిటీ అంశంపై రెండ్రోజుల వర్క్‌షాప్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాల భద్రత కోసం అనేక సంస్థలు ఎథికల్ హ్యాకింగ్‌ను వినియోగిస్తున్నట్లు తెలిపారు. హ్యాకింగ్ పద్ధతులను వివరించారు. కళాశాల డైరెక్టర్ ఈవీ ప్రసాద్ మాట్లాడుతూ ఈ మెయిల్, బ్యాంకు అకౌంగ్ హ్యాకింగ్, బారిన పడకుండా సెక్యూరిటీ ప్రొవైడ్ చేసే టెక్నాలజీని నేర్చుకోవాలని సూచించారు. ఇటువంటి వర్క్‌షాప్‌లు నిర్వహించటం వల్ల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. కార్యక్రమంలో సీఎస్ఈ డీన్ ఆర్.చంద్రశేఖరం, సీఎస్ఈ విభాగాధిపతి ఎస్.వి.రవిశంకర్, ఐటీ విభాగాధిపతి డి.నాగరాజు, సీఎస్ఐ స్టూడెంట్ బ్రాంచి కౌన్సిలర్ ఎస్.నాగాంజనేయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సాయిసతీష్

LAKIREDDY BALIREDDY COLLEGE OF ENGG
LIBRARY

[illegible] 31/10/15

### ఎల్‌బిఆర్‌సిఈలో

## ఎథికల్ హ్యాకింగ్‌పై వర్క్‌షాప్



విద్యార్థునుద్దేశించి మాట్లాడుతున్న సాయిసతీష్

**మైలవరం, అక్టోబర్ 30 (కెఎన్ఎన్)** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో సిఎస్ఐ స్టూడెంట్ బ్రాంచ్‌ఆధ్వర్యంలో ఐటి, సిఎస్ఇ, ఎంసిఎ విద్యార్థులకు ఎథికల్ హ్యాకింగ్ మరియు సైబర్ సెక్యూరిటి అనే అంశంపై రెండు రోజుల వర్క్ షాప్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ సాయి సతీష్ సిఇఓ ఆఫ్ ఇండియన్ సర్వర్స్ పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత పరిశోధనారంగంలో ఎథికల్‌హ్యాకింగ్ ప్రథమస్థానంలో ఉందన్నారు. అంతర్జాల భద్రత కోసం అనేక సంస్థలు ఎథికల్ హ్యాకింగ్‌ను వినియోగిస్తున్నాయని, హ్యాకింగ్ యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. అనంతరం కళాశాల డైరక్టర్ డాక్టర్ ఇవి ప్రసాద్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ ఈ - మెయిల్, బ్యాంకు అకౌంట్ హ్యాకింగ్‌బారిన పడకుండా సెక్యూరిటీ ప్రొవైడ్ చేసే టెక్నాలజీని నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఇ డీన్ ఆర్ చంద్రశేఖర్, సిఎస్ఇ విభాగాధిపతి ఎస్ రవిశంకర్, ఐటి విభాగాధిపతి డి నాగరాజు, సిఎస్ఐ స్టూడెంట్ బ్రాంచ్ కౌన్సిలర్ యస్ నాగంజనేయులు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి 31/10/15

## ఎల్బీఆర్‌సీఈలో వర్క్‌షాప్

మైలవరం : స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్ఐ స్టూడెంట్ బ్రాంచి ఆధ్వర్యంలో ఐటీ, సీఎస్ఇ, ఎంఇఎ, విద్యార్థులకు ఎథికిల్ హ్యాకింగ్ అండ్ సైబర్ సెక్యూరిటీపై రెండు రోజుల వర్క్‌షాప్‌ను శుక్రవారం ప్రారంభించారు. ముఖ్యఅతిధి ఇండియన్ సర్వర్స్ ఆఫ్ సీఈఓ సాయిసతీష్ మాట్లాడుతూ ప్రస్తుత పరిశోదనా రంగంలో ఎథికల్ హ్యాకింగ్ టెక్నిక్స్ గురిచి వివరించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ .ఇ.వి ప్రసాద్ మాట్లాడుతూ ఈ-మెయిల్, బ్యాంకు అకౌంటు హ్యాకింగ్ బారినపడకుండా సెక్యూరిటీ ప్రొవైడ్ టెక్నాలజీని నేర్చుకోవాలని సూచించారు. ఇలాంటి వర్క్‌షాప్‌ల వల్ల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెరుగావుతాయని పేర్కొన్నారు. సీఎస్ఈ డీన్ చంద్రశేఖరం, సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ యస్. రవిశంకర్, ఐటీ విభాగాధిపతి డాక్టర్ డి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.